క్లుప్తంగా

మహిళలకు హెల్త్‌క్యాంపు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

కోదాడ : పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో 50మంది మహిళలకు పరీక్షలు నిర్వహించినట్లు బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అనంతరం బ్యాంకు పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పొదుపు సంఘం మహిళలకు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, పొదుపు సంఘం మహిళలు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఫౌండేషన్ చైర్మన్, హెచ్‌ఎం

మఠంపల్లి : మండలంలోని వరదాపురం జెడ్పీ పాఠశాల పదోతరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్ గురువారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మెరుగైన ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల మాజీ హెచ్‌ఎం దంతూరి సైదులుగౌడ్, హెచ్‌ఎం జానకిరాములు, ఉపాధ్యాయులు లక్ష్మీదేవి, రాధిక, మాధురి, సతీష్, ఇస్మాయిల్, వీరారెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చక్రస్నానాలు



నారసింహ హోమ పూజలో పాల్గొన్న భక్తులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని తొగర్రాయిలో గల శ్రీ సంతాన వేణుగోపాలస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం సుదర్శన నారసింహ, మూలమంత్ర హోమాలు, మహాపూర్ణాహుతిని జరిపారు. అనంతరం స్వామివారికి గ్రామంలో ప్రవహిస్తున్న అంతర గంగ వాగులో చక్రస్నానాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటేశ్వర రావు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



గరిడేపల్లిలోని జెడ్పీ పాఠశాలలో..

గరిడేపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వివిధ వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

చీరల పంపిణీ

చిలుకూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం ఏఎన్‌ఎం, ఆశవర్కర్లకు ఆ పార్టీ ఈసీ సభ్యుడు పిల్లుట్ల శ్రీనివాస్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుకూరి ఉపేందర్, నాయకులు కందుకూరి శ్రీను, ముదిగొండ నాగయ్య, కందుకూరి వెంకన్న తదతరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

గరిడేపల్లి : పేదల పార్టీ అంటేనే టీడీపీ అని, ఆ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని టీడీపీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ప్రారంభించి కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు ఉంటుందన్నారు. కార్య క్రమంలో మండల కన్వీనర్ కిసరి నాగయ్య, నాయకులు గుండు వెంకటేశ్వర్లు గౌడ్, మామిడి వెంకన్నగౌడ్, మాచర్ల రవి, మద్రి రాములు, ఎల్లావుల ఉపేందర్, రంజాన్, రామచంద్రరావు, వెంకటేశ్వర్లు, కోటయ్య, వీరయ్య, పాండునాయక్ ఉన్నారు.

పాలకవీడు : గ్రామాల్లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు మండవ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని బొత్తలపాలెంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ బైక్ ర్యాలీ చేపట్టి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ అమరయ్య, నాగయ్య, సైదులు, ఆదినారాయణ, వెంకటేశ్వర్లుగౌడ్, వెంకట్‌రెడ్డి, రాములు, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై ఆన్‌లైన్ ఫిర్యాదులు

- మున్సిపాలిటీల్లో కబ్జాలు, ఆక్రమణలకు చెక్‌పెట్టేలా చర్యలు
- ప్రత్యేక పోర్టల్ ద్వారా పర్యవేక్షణ
- 22రోజుల్లో ఫిర్యాదులు పరిష్కరించనున్న ఎన్‌ఫోర్స్‌మెంట్

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీల్లో, పట్టణాలలో ఇకపై అక్రమ నిర్మాణాలు, అనధికార లేఅవుట్లు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం స్థలాల ఆక్రమణలు, అక్రమాలు జరిగినా ఇక ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేయొచ్చు. ఇందుకోసం పురపాలక శాఖ ఓ ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వాటిపైనే ఎక్కువగా అర్జీలు వస్తున్నాయి. రాతపూర్వకంగా అందిస్తున్న దరఖాస్తులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా రోజుల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశాన్ని ప్రజలకు కల్పిస్తోంది.

ప్రతీది టీఎస్ బీపాస్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తోనే..

మున్సిపాలిటీల్లో అక్రమ నిర్మాణాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవు. ప్రతీది టీఎస్ బీపాస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారానే జరగాల్సి ఉంది. ఈ విధానం ద్వారానే గత రెండేళ్లుగా మున్సిపాలిటీలలో భవన నిర్మాణాల అనుమతి జారీ చేస్తుండగా దీనిని అనుబంధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక



హుజూర్‌నగర్ పట్టణ వ్యూ

పోర్టల్‌ను తీసుకోచ్చారు. ఇక నుంచి ఎలాంటి సమస్యలు ఉన్నా ఇకపై ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. దీని కోసం ఇటీవల టౌన్ ప్లానింగ్ అధికారులకు కూడా శిక్షణ ఇచ్చారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందానికి కూడా త్వరలోనే దీనిపై శిక్షణ ఇవ్వనున్నారు.

22రోజుల్లో ఫిర్యాదుల పరిష్కారం..

రాష్ట్ర పురపాలక శాఖ ఆధ్వర్యంలో టీఎస్ బీపాస్‌లోని ఫిర్యాదుల విభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ పోర్టల్‌ను రాష్ట్ర పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ కార్యాలయం పర్యవేక్షిస్తుంది. వెబ్‌సైట్‌లో ఫిర్యాదుల వివరాలు, నిర్మాణాల ఫొటోలు అప్‌లోడ్ చేయాలి. వాటిని కలెక్టర్, కమిషనర్‌తో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్‌లోని సభ్యులు, పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు పర్యవేక్షిస్తారు. నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తే వాటిని తొలగించే అధికారం వారికి ఉంటుంది. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై ఈ విభాగం చర్యలు తీసుకుంటుంది. ఫిర్యాదు అందిన 22పనిదినాల్లో వాటిని పరిష్కరించాల్సి ఉంటుంది. జాప్యం చేసే సంబంధిత అధికారులపై సైతం చర్యలు తీసుకునే వీలు ఉంది.

ప్రజలకు అవగాహన కల్పించాలి..

ఎన్‌ఫోర్స్‌మెంట్ పోర్టల్‌పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనిపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు శిక్షణ కార్యక్రమంలో ఉన్నతాధికారులు సూచించినా ఇప్పటి వరకు దానిని అమలు చేసిన దాఖలాలు కనబడటం లేదు. పైగా దీని గురించి ఉద్యోగులను అడిగితే మాకు పెద్దగా తెలిదనే సమాధానం వస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు



మున్సిపాలిటీల పరిధిలో ఎటువటి అవకతవకలు, అక్రమాలు జరిగినా ప్రజలు నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం ప్రభుత్వం కల్పించింది. ఫిర్యాదులను ఆన్‌లైన్ పోర్టల్, ఈ మెయిల్, వాట్సాప్‌ల ద్వారా కూడా పంపవచ్చు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి 22రోజుల్లో పరిష్కరిస్తాం. ఈ అవకాశాన్ని మున్సిపాలిటీల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

– కె.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్, హుజూర్‌నగర్

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

హుజూర్‌నగర్ : బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధికార ప్రతినిధి, బీసీ రిజర్వేషన్ పోరాట స్టీరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దేశగాని సాంబశివగౌడ్ అన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ల సాధనకై బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు మంద రవి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో కోటి సంతకాలసేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జార్ఖండ్, తమిళనాడు, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఇస్తున్న మాదిరిగా తెలంగాణలో కూడా బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోల్ నవీన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.ఉపేందర్, నాయకులు సుబ్బుగౌడ్, కె.నరసింహారావు, ఎం.రమణ, జి.రామస్వామి, గోవింద్, హుస్సేన్, కరుణాకర్, నాగుల్‌బీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాంబశివగౌడ్

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



ప్రచార కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కోదాడరూరల్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిమిర్యాల, మంగళితండాల్లో హాథ్‌సే హాథ్ జోడో యాత్రను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమాలు, ఆక్రమణలు ఎక్కువయ్యాయని ఆయన విమర్శించారు. ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ సామాన్యుడిని అనేక రకాల ఇబ్బందులకు గుర్తి చేస్తుందన్నారు. గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలను వివరించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటికి యాత్ర ప్రచార కరపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి, చిమిర్యాల సర్పంచ్ కొండా శైలజ, కొత్త గుర్వయ్య, గద్దల వెంకటేశ్వర్లు, కొండా పూర్ణ, వీరు నాయక్, శ్రీను, సిసింద్రి, సురేష్ ఉన్నారు.

మహిళల సంక్షేమానికి కేసీఆర్ కృషి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె : మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డలకు వరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని రావిపహాడ్, సిరికొండ గ్రామాల్లో పర్యటించి 15మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందజేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ఆడబిడ్డలకు సొంత మేనమామగా, అన్నగా ఉండి వారి అభివృద్ధికి కృషిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటాచారి, డీటీ సూరయ్య, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి



హుజూర్‌నగర్‌రూరల్ : మాట్లాడుతున్న ఎంపీపీ



చిలుకూరు : సమీక్ష నిర్వహిస్తున్న రూపేందర్‌సింగ్

హుజూర్‌నగర్‌రూరల్ : వేసవి సమీపిస్తున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని జిల్లా పంచాయితీ అధికారి ఎస్.యాదయ్య అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. మంచినీటి సరఫరా, ఇంటి పన్నుల వసూలు, మన ఊరు మనబడి, తదితర విభాగాల పనులపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శాంతకుమారి, ఎంపీఓ మౌలాన, మిషన్ భగీరథ డీఈ, పంచాయతీరాజ్ ఏఈ, ఎంఈఓ, క్యాదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలను సక్రమంగా అమలుచేయాలి

చిలుకూరు : ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి రూపేందర్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయలంలో మండల స్థాయి అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అన్నారు. సంక్షేమ పథకాలు అమలులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా చర్యలు తప్పవన్నారు. సమావేశంలో తహసీల్దార్ రాజేశ్వరీ, ఎంపీడీఓ ఈదయ్య, ఎస్‌ఐ చల్లా శ్రీనివాస్‌రావు, ఎంఈఓ సలీమ్‌షరీఫ్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

కోదాడరూరల్ : అంధత్వ నివారణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కంటివెలుగు శిబిరాలను ఏర్పాటు చేస్తుందని, ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి కోరారు. గురువారం మండల పరిధిలోని గుడిబండలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్ష చేయించుకోవాలని అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లంకెల అలివేలుమంగమ్మ, వైస్ ఎంపీపీ మల్లెల రాణి, డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ నాగేశ్వరరావు, ఓ.శ్రీనివాసరెడ్డి, సలీం, శేషు, సురేష్ ఉన్నారు.

చిలుకూరు : గ్రామాల్లో ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని వైస్‌ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు, సర్పంచ్ మీసాల గంగా లింగయ్య అన్నారు. గురువారం మండలంలోని రామాపురంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కంటి వెలుగు డాక్టర్ నాజియా, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్‌ఎమ్ మీరాబి, విజయ, వార్డుసభ్యులుపాల్గొన్నారు.



కోదాడరూరల్ : గుడిబండలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కవిత

కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం

మోతె : తెలంగాణలో కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సంబండవర్గాలకు లబ్ధి చేకూరుతున్నాయన్నారు. కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు, కంటి అద్దాలు తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కారింగుల సైదులు, వార్డుమెంబర్లు మూడు భిక్షం, కోల లక్ష్మి, కృష్ణ, వెంకన్న, ప్రభాకర్‌రెడ్డి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



చిలుకూరు : రామాపురంలో కంటి వెలుగును పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ, సర్పంచ్



మోతె : కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ పుల్లారావు

‘చలో ఢిల్లీ’ని విజయవంతం చేయాలి

మునగాల : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక విధానాలను వ్యతిరేకిస్తూ సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల మండల సంయుక్త విస్తృతస్థాయి సమావేశం మండల రైతు సంఘం అధ్యక్షుడు చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఉపయోగపడకుండా మోదీ ప్రభుత్వం మేలు చేయకుండా కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడుతుందని ఆరోపించారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి డి.స్టాలిన్‌రెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి బచ్చలకూర స్వరాజ్యం, కౌలు రైతుసంఘం రాష్ట్ర నాయకుడు షేక్ సైదా, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష , కార్యదర్శులు ఆరె.రామకృష్ణారెడ్డి, సొంపంగు జానయ్య, సైదులు, మల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగరాజు, కిన్నెర వెంకన్న, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాములు

వైభవంగా అమ్మవారి పసుపు, కుంకుమల ఊరేగింపు

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం పరిధిలోని త్రివేణినగర్‌లో వెలసిన శ్రీలక్ష్మీతిరుపతమ్మ అమ్మవారి ఆలయం నుంచి పసుపు, కుంకుమలను గురువారం రాత్రి పెనుగంచిప్రోలు తరలించేందుకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ చిలువేరు నాగేశ్వరరావు నాగమణి దంపతులు అమ్మవారి పసుపు కుంకుమలను పెనుగంచిప్రోలు తీసుకెళ్లారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

రేపాలలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



రథోత్సవం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మునగాల : మండలంలోని రేపాల గ్రామశివారులో వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడో రోజు రాత్రి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది భక్తులు పాల్గొన్నారు. కాగా 8వరోజైన గురువారం రాత్రి చక్రతీర్థం, పూర్ణాహుతి, దోపు కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు పోనుగోటి రంగా, ఆలయ అర్చకులు చివలూరి రామకృష్ణాచార్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

స్థల ఆక్రమణదారులపై చర్య తీసుకోవాలి

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీ పరిధిలోని సీఐటీయూ కార్యాలయ స్థలాన్ని కాపాడాలని, అక్రమానికి పాల్పడిన వారిపై, సహకరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, పట్టణ కార్యదర్శి నాగారపు పాండు కోరారు. ఈ సందర్భంగా గురువారం సీపీఎం, సీఐటీయూ, ఏఐకేఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డితో నాయకులు మాట్లాడారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తులపై, అందుకు సహకరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతో కమిషనర్ స్పందిస్తూ ఈ విషయాన్ని కలెక్టర్‌కు సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేసి న్యాయం జరిగేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి.వెంకటరెడ్డి, కౌన్సిలర్ త్రివేణి, జిల్లా కమిటీ సభ్యులు పి.వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పి.హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీలం శీను, నాయకులు సోమయ్య, యోనా, మురళి, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు సమస్య వివరిస్తున్న నాయకులు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు మంజురైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం సొసైటీ వైస్ చైర్మన్ అక్కినపల్లి జానకీరామాచారి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీను, రామారావు, రవి, వెంకయ్య, లింగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న వైస్ చైర్మన్, నాయకులు

మెట్టెలు, మంగళసూత్రం అందజేత

మునగాల : మండలంలోని ఆకుపాముల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జల్లా వెంకటేశ్వర్లు -మంగమ్మ దంపతుల కుమార్తె జ్యోతిర్మయి వివాహం సందర్భంగా గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్ ఆసిఫ్‌నగర్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న చెరుపులపల్లి శ్రీనివాస్ సహకారంతో వాస్విక్ ఫౌండేషన్ అధ్యక్షుడు నిడికొండ నరేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు నూకల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మెట్టెలు, మంగళసూత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కేశగాని వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ శ్రీనివాస్, సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ రామిరెడ్డి, వెంకట్, వెంకటేశ్వర్లు, సత్యం , ఫౌండేషన్ సలహాదారుడు వేలాద్రి పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి



మహాసభల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) మహాసభలను జయప్రదం చేయాలని సమితి రాష్ట్ర అధ్యక్షుడు కె.ఏసురత్నం అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్ల కోసమే దళితులను ఉపయోగించుకుంటున్నాయే తప్ప వారికి మేలు చేయడం లేదన్నారు. ఈనెల 31న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే డీహెచ్‌పీఎస్ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రాజు, పట్టణ అధ్యక్షురాలు కె.సత్యవతి, రాష్ట్ర కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.సూర్యనారాయణ, నాయకులు జి.వెంకటేశ్వర్లు, సాలమ్మ, నాగమ్మ, తిరుపతమ్మ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ : నిబంధనలకు విరుద్ధంగా వచ్చే ఏడాదికి ఇప్పటి నుంచే అడ్మిషన్లు తీసుకుంటున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్‌రావు కోరారు. గురువారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అడ్మిషన్ల పేరుతో వచ్చే ఏడాదికి సంబంధించి వేలకు వేలు ఫీజు వసూలు చేస్తున్న స్కూళ్ల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారులు స్పందించాలని కోరారు.

బాధ్యులపై చర్యలు తప్పవు

చిలుకూరు : ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసి నష్టం కలిగించిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎంపీడీఓ ఈదయ్య అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురంలో గల పల్లెప్రకృతి వనం, క్రీడా ప్రాగణం, నర్సరీలోని ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన స్థలాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీఓ పాండుయాదవ్, ఏపీఓ నిర్మల, గ్రామకార్యదర్శి సారిక ఉన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని దీక్ష

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో గల ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష గురువారం 11వ రోజుకు చేరింది. దీక్షలో పేదల సంఘం నాయకులు వాస పల్లయ్య, వాస కరుణాకర్, పల్లవి, మర్యామ్మ, మల్లేశ్వరీ, నాగమ్మ తదితరులున్నారు.

ఘనంగా అంకమ్మవారికి జలాభిషేకం

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలం దొండపాడులో గల శ్రీతిరుపతమ్మవారి కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం అంకమ్మ అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో జలబిందెలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

ఆలయానికి ఉయ్యాల బహూకరణ..

చింతలపాలెం మండలం రేబల్లెలోని శ్రీ గంగా పార్వతీ సమేత శారదా చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో స్వామివారి పవళింపు సేవకు ఉయ్యాలను దాతలు దేవాలయం స్వీపర్ కొప్పెన బోయిన అప్పమ్మ చిన్న కుమారుడు గోపి తిరుపతమ్మ దంపతులు గురువారం దేవస్థానానికి బహూకరించారు.

గ్రామ పారిశుద్ధ్య ప్రణాళికపై శిక్షణ

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, సర్పంచ్‌లు, వీఓఏలు, క్షేత్ర సహాయకులకు స్వచ్ఛ భారత్ మిషన్ ఫేస్–2 అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రారంభించారు. దీనిలో భాగంగా మొదటి రోజుల పలు అంశాలపై వారికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్, ట్రెనర్ నరేందర్‌రెడ్డి, హరి, ఏపీఓ, టీఏలు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

నడిగూడెం : మండల సహకార సంఘం పరిధిలోని నడిగూడెం, వల్లాపురం గ్రామాల్లో గోదాముల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలంటూ గురువారం కలెక్టర్ ఎస్.వెంకట్రావుకు కలెక్టరేట్‌లో నడిగూడెం సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్ వినతిపత్రం అందజేశారు. ఈ గోదాముల నిర్మాణంతో రైతులకు ఎరువుల పంపిణీ జరుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయన వెంట వల్లాపురం డైరెక్టర్ వట్టికూటి వెంకన్న తదితరులు ఉన్నారు.

గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలి

పాలకవీడు : మండలంలోని మహంకాళిగూడెం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డీవైఎఫ్‌ఐ మండల అధ్యక్షుడు నన్నెపంగు రమేష్ అధికారులను కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గ్రామంలో వాటర్‌ప్లాంట్ మరమ్మతులకు గురై 2నెలలు గడుస్తున్నా పట్టించుకునేవారు లేరన్నారు. వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి సమయంలో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కుక్కలు, కోతుల బెడద తీవ్రంగా ఉందని వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

గుండా సుశీలమ్మకు సన్మానం

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన శ్రీ అన్నమయ్య భజన మండలి గౌరవ అధ్యక్షురాలు, భజన పుస్తకాలను ముద్రించిన గుండా సుశీలమ్మను గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వాసవీ వనితా క్లబ్ అధ్యక్షురాలు సుభాషిని, వాసవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

మోతె : మండల పరిధిలోని విభళాపురంలో గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా మైనంపాటి వీరారెడ్డి, మహిళా అధ్యక్షురాలుగా గోసల రమణభూపతిరెడ్డి, యూత్ అధ్యక్షుడిగా పనస శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఉప్పుల ఉపేందర్, సామిరెడ్డి నవ్యారెడ్డి, వర్కింగ్ కమిటీ సభ్యుడిగా పులిగుజ్జ శ్రీశైలం ఎన్నికయ్యారు.